ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.05.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జై శంకర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఈరోజు న్యూఢిల్లీలో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యంపై విస్తృత స్థాయి చర్చలు జరిపారు.
2. ఆఫ్రికాలో విస్తరిస్తున్న ఎబోలా వైరస్ ను ఎదుర్కొనేందుకు ఆ దేశానికి అత్యవసర వైద్య సరఫరాలు , రక్షణ కిట్ల తొలి విడతను భారత్ ఈరోజు పంపించింది.
3. రేపు 2026 సంవత్సరానికి సంబంధించిన పద్మ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రదానం చేస్తారు.
4. వాంఖడే స్టేడియంలో జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ పై రాజస్థాన్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది.

JAISHANKER:

విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జై శంకర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఈరోజు న్యూఢిల్లీలో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యంపై విస్తృత స్థాయి చర్చలు జరిపారు. వాణిజ్యం , ఇంధనం, మానవ వనరుల మార్పిడి, ప్రాంతీయ భద్రత వంటి కీలక రంగాల్లో సహకారాన్ని విస్తరించేందుకు చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ జైశంకర్.. రెండు దేశాల మధ్య త్వరితగతిన వాణిజ్య ఒప్పందాన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే ఇంధన వాణిజ్యం విస్తరణను స్వాగతిస్తూ , భారత్‌కు విభిన్న ఇంధన వనరులు అత్యంత అవసరమని ఆయన తెలిపారు. ఇరాన్ అంశంపై మాట్లాడుతూ.. గ్లోబల్ ఇంధన ధరలు తక్కువగా ఉండటం , అంతర్జాతీయ వాణిజ్యానికి ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగడం భారత్ , అమెరికా రెండింటికీ ముఖ్యమని అన్నారు.

Bite: జై శంకర్

అమెరికా విదేశాంగ మంత్రి రుబియో మాట్లాడుతూ.. ఈ భాగస్వామ్యం వ్యూహాత్మకంగా అత్యంత కీలకమని , ప్రపంచంలో భారత్ - అమెరికాకు అత్యంత ముఖ్యమైన భాగస్వాముల్లో ఒకటని పేర్కొన్నారు. క్వాడ్ విదేశాంగ మంత్రుల సదస్సులో పాల్గొనడానికి రుబియో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా నిన్న భారత్‌కు చేరుకున్నారు. ఈ సదస్సు ఈ నెల 26న జరుగుతుంది.

NSD

## INDIA - AFRICA MEDICAL HELP

ఆఫ్రికాలో విస్తరిస్తున్న ఎబోలా వైరస్ ను ఎదుర్కొనేందుకు ఆ దేశానికి అత్యవసర వైద్య సరఫరాలు , రక్షణ కిట్ల తొలి విడతను భారత్ ఈరోజు పంపించింది. విదేశాంగ మంత్రి జై శంకర్ సోషల్ మీడియా లో ఈ విషయాన్ని వెల్లడిస్తూ.. ఎబోలా సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఆఫ్రికాకు సహాయంగా, భారత్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని , అలాగే ఆఫ్రికన్ యూనియన్ తో సహకారం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సహాయం ద్వారా ఆఫ్రికా దేశాలతో భారత్ కొనసాగిస్తున్న ప్రజారోగ్య సహకారం మరోసారి స్పష్టమైంది. ఎబోలా ఒక తీవ్రమైన ప్రాణాంతక వైరల్ వ్యాధి. దీని వ్యాప్తిని అరికట్టేందుకు అత్యవసర ప్రజారోగ్య చర్యలు అంతర్జాతీయ స్థాయి సమన్వయం ఎంతో అవసరం.

NSD

## WB-FALTA RESULT

పశ్చిమబెంగాల్ లోని ఫల్తా అసెంబ్లీ నియోజకవర్గా నికి జరిగిన రీ పోలింగ్‌లో బీజేపీ అభ్యర్థి దేబాన్షుపండా ఘన విజయం సాధించారు. ఆయన లక్షా 9 వేలకుపైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. సీపీఐ అభ్యర్థి శంభునాథ్ కుర్మి 40 వేల 600కు పైగా ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ రజాక్ మొల్లా - మూడో స్థానంలో నిలిచారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ

ఎన్నికల పోలింగ్ సమయంలో భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ఎన్నికల సంఘం.. ఫల్తా నియోజకవర్గంలో ఈ నెల 21 రీపోలింగ్ నిర్వహించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని.. సువెందు అధికారి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో మొట్టమొదటిసారి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

Nsd

**PRADHAN-CBSE**

CBSE రీ-వాల్యుయేషన్ ప్రక్రియ ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం IIT మద్రాసుకు చెందిన ప్రొఫెసర్లు, సాంకేతిక నిపుణుల బృందాన్ని CBSEకు సహాయంగా పంపించాలని నిర్ణయించారు. CBSE పోస్ట్-రిజల్ట్ సేవల పోర్టల్‌పై విద్యార్థులు , తల్లిదండ్రులు వ్యక్తం చేసిన ఆందోళనలు, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది. IIT మద్రాస్ నిపుణుల బృందం సాంకేతిక వ్యవస్థల్లో మెరుగుదల చేపట్టి , ముఖ్యంగా పోర్టల్ స్థిరత్వం , సర్వర్ పనితీరును పరిశీలిస్తుంది.

Nsd

**REV MUST ANNOUNCEMENT:PEOPLE'S PADMA**

2026 సంవత్సరానికి సంబంధించిన పద్మ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రేపు ప్రదానం చేస్తారు. ఈ సందర్భంగా ఆకాశవాణి తమ ప్రత్యేక కార్యక్రమాల శ్రేణిలో భాగంగా మొత్తం 16 ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది. ఈ ఎపిసోడ్‌లలో పద్మ పురస్కార గ్రహీతల జీవితం, సేవలు, సాధనలు, వారి కృషిపై ప్రత్యేక సమాచారం అంది స్తారు. ఈ కార్యక్రమం రేపు ఉదయం 9 గంటల 10 నిమిషాలకు ఆకాశవాణి గోల్డ్ ఛానల్‌లో , అలాగే News On Air యాప్, NEWS ON AIR యూట్యూబ్ ఛానల్‌లో కూడా ప్రసారం అవుతుంది.

డెస్క్

**MORN. G-RAM-G DRAFT RULES**

విస్తృత ప్రజా సంప్రదింపుల కోసం 'విబి-జి రా మ్ జి' చట్టం, 2025 కింద ప్రభుత్వం ముసాయిదా నిబంధనలను ప్రచురించింది. దీనిపై ఏ వ్యక్తి అయినా, భాగస్వామ్య పక్షాలు సంస్థలు లేదా విద్యాసంస్థలు తమ అభ్యంతరాలను లేదా సూచనలను వచ్చే నెల 21వ తేదీ లోపు పరిశీలన కోసం సమర్పించవచ్చని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ చట్టం.. 20 సంవత్సరాల నాటి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 స్థానంలో వస్తోంది. కొత్త చట్టం ప్రకారం, ఒక ఆర్థిక సంవత్సరంలో చట్టబద్ధమైన ఉపాధి హామీని 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం దీని ముఖ్య లక్ష్యం.

మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం, ఈ ముసాయిదా నిబంధనలు చట్టంలోని సెక్షన్ 33 ఇతర సంబంధిత నిబంధనలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. ఈ కొత్త చట్టం వేతనాల చెల్లింపు సకాలంలో, పారదర్శకంగా జవాబుదారీతనంతో జరిగేలా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే నిర్దేశిత సమయంలోగా పని కల్పించని పక్షంలో నిరుద్యోగ భృతి అందించే నిబంధనను కూడా ఈ చట్టం కలిగి ఉంది.

**NSD**

**RAM MOHAN NAIDU-TIRUPATI**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించా లని కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ లోని తిరు మలలో మీడియాతో మాట్లా డుతూ మంత్రి.. దేశ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడం, కాపాడటం పట్ల ప్రభుత్వం నిబద్ధతతో ఉందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం కాలినడక మార్గంలో టీటీడీ చేసిన ఏర్పాట్లను మంత్రి అభినందించారు. తిరుమలలో కల్పించిన సదుపాయాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని , ఈ సౌకర్యాలు ఎన్‌డీఏ ప్రభుత్వ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

NSD

## CRICKET-IPL

ఐపీఎల్ 26లో భాగంగా ముంబైలోని వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ జట్టుతో రాజస్థాన్ రాయల్స్ జట్టు తలపడుతోంది. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఇక కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో రాత్రి జరిగే మరో మ్యాచ్‌లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు, ఢిల్లీ క్యాపిటల్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30నిమిషాలకు ప్రారంభం కానుంది.

NSD

## PAK BLAST- EARLY

పాకిస్తాన్‌లోని బలోచిస్తాన్ ప్రాంతంలో ఈరోజు రైల్వే ట్రాక్ లక్ష్యంగా జరిగిన ఒక శక్తివంతమైన పేలుడులో కనీసం 30 మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. బలోచిస్తాన్ రాజధాని నగరం క్వెట్టాలోని చమన్ ఫాటక్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఒక రైలు పాక్షికంగా దెబ్బతినగా, ఆ ప్రాంతంలో పార్క్ చేసి ఉన్న 10 వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. ఘోర ఘటన అనంతరం క్వెట్టా అంతటా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర పరిస్థితిని (ఎమర్జెన్సీ) ప్రకటించారు. పరిస్థితిని సమీక్షించడానికి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడానికి వైద్యులు, వైద్య సిబ్బందిని అత్యవసరంగా రప్పించారు.

**NSD**

**AKASHVANI** **PRABHAKAR :: KAVITA**
**NEWS SERVICES DIVISION**
**ENGLISH - 1805 HRS** **24.05.2026**

THIS IS AKASHVANI;
THE NEWS READ BY: **<u>NISHIT KUMAR.</u>**
**(SIGNATURE TUNE)**
**<><><>**

External Affairs Minister Dr S Jaishankar and US Secretary of State Marco Rubio held wide-ranging discussions in New Delhi today. Both leaders reaffirmed the strength of the India-US strategic partnership and outlined key areas of cooperation, including trade, energy, mobility and regional security. Addressing a press conference following delegation-level talks, Dr Jaishankar highlighted the need to conclude a trade agreement at the earliest, welcomed the expansion in energy trade, and stressed that diversified energy supplies are vital for India's energy security.

**(S/B JAISHANKAR-ENERGY TRADE - 20 SECS)**

On the Iran conflict, Dr Jaishankar said, both India and the United States have a strong interest in ensuring that global energy prices remain low and that there is unimpeded commerce.

US Secretary of State Marco Rubio strongly underscored the strategic dimension of the partnership, describing India as one of the United States' most important partners in the world.

Mr. Rubio arrived in India yesterday on a four-day visit to participate in the Quad Foreign Ministers' Meeting, which will be held on the 26th of this month.

**<><><>**

In West Bengal, Bharatiya Janata Party candidate Debangshu Panda has registered a landslide victory in the repoll in Trinamool Congress Baston Falta Assembly constituency. Mr. Panda won the seat by over one lakh nine thousand votes.

Communist Party of India (Marxist) candidate Shambhuanth Kurmi finished in second place with over forty thousand six hundred votes. Congress candidate Abdur Razzak Molla came third and Trinamool Congress candidate Jahangir Khan was pushed to the fourth position with over seven thousand seven hundred votes.

Election Commission had ordered a repoll in Falta following allegations of large-scale malpractice during the polling for the West Bengal Assembly elections. The repolling was held on 21st of this month.

The BJP had won 207 seats in the recent assembly polls and formed its first government in the state with Suvendu Adhikari as Chief Minister.

**<><><>**

Union Education Minister Dharmendra Pradhan has given directions to depute a team of professors and technical experts from Indian Institute of Technology (IIT) Madras **and IIT, Kanpur** to assist the Central Board of Secondary Education (CBSE) in ensuring a glitch-free re-evaluation process. This decision has been taken in view of the developments and concerns raised by students and parents regarding the CBSE post-result services portal. The Ministry of Education in a statement said that the expert team from **IITs** will implement technological improvements of the systems and will

specifically examine portal stability and server performance. The team will also examine the overall IT Infrastructure robustness and assist in taking corrective measures to ensure that login authentication, user access systems, payment gateways are accurate and in order.

**<><><>**

The Government has advised all Indian citizens to avoid non-essential travel to the Democratic Republic of the Congo, Uganda, and South Sudan until further notice, in view of the evolving Ebola Outbreak situation. It also directed Indian citizens currently residing in or travelling to these countries to strictly follow public health guidance issued by local authorities and maintain heightened precautions. Ministry of Health and Family Welfare informed that India has not reported any case of Ebola Disease.

**<><><>**

President Droupadi Murmu will present Padma Awards for the year 2026 at a Civil Investiture Ceremony tomorrow. On this occasion, we are broadcasting 16 programmes as part of our series, 'People's Padma on Akashvani'. In these episodes, we provide listeners insights into the work and life of Padma awardees. These episodes are being broadcast today and tomorrow on 100.1 Akashvani Gold Channel. It can also be heard on News On Air App and NEWS ON AIR OFFICIAL Youtube channel. So stay tuned to Akashvani today and tomorrow.

**<><><>**

A four-member medical team from the All India Institute of Medical Sciences (AIIMS) Delhi today conducted second autopsy of former model turned actor Twisha Sharma in Bhopal. The post-mortem lasted nearly three hours under tight security arrangements. After completion of legal formalities, the body was handed over to the family, and the last rites were performed at the Bhadbhada crematorium in Bhopal.

Her family had requested the medical team to adopt a multidisciplinary forensic, pathological and radiological approach and independently examine concerns they claimed were not adequately addressed during the first post-mortem conducted in the city.

**<><><>**

The India Meteorological Department has issued red colour warning for Heat Wave to Severe Heat Wave conditions for East Uttar Pradesh, East Madhya Pradesh, and Vidarbha today. The weather agency also forecast, heat wave conditions in isolated pockets over Uttar Pradesh, Madhya Pradesh, Vidarbha, Punjab, Haryana, Chandigarh and Delhi during the next 5 days.

**<><><>**

**AND THAT IS THE END OF THIS NEWS BULLETIN.**

**(SIGNATURE TUNE)**

**<><><>**